వినోద రచన :

# ....వ్రతం తప్పినా, వంట తప్పలేదు

కె. వి. సూర్యనారాయణ

ఉమా!....ఉమా!....

నిన్నే? మాట్లాడవేం?

మూగభాష, జంతుసంగీతమున్నూ శుక్రవారమా?

బాగుంది గొడవ భోజనాన్కి లేవమన్నావా?

నీకెన్నిసార్లు చెప్పినా ఈ పిచ్చిపోలేదే మౌనవ్రతం ఉపవాసదీక్షను. ఎందుకివి? హస్తవిన్యాసం చేసి చూపిస్తో ఈ వేళకి హోటల్లో భోంచేయండని కోరింది.

ఉపవాసానికి నాకేం అభ్యంతరంలేదు కాని (రేషనింగువిషయం కాకపోయినా) యీ మూగనోమేమిటి? గాంధీగారికి ఆదివారం, ఓమూండూరికి కృత్తిక నక్షత్రం, ఉమకి శుక్రవారం, ఈవిడకూడ కొంపతీసి ప్రధానామాత్యాయిని అవదుకదా? అంత దేవతాభక్తి వున్నందుకు అధమపక్షం ఓ రాయబారిణి ఐనా ఔతుంది.

ప్రస్తుతం నా భోజనం విషయం డబ్బులపాటివారి యింట్లోనే లేకపోతే సమాన హక్కులకు భంగం.

★

అర్థాకలి భోజనాన్కి చింతిస్తో ఏదీ గతీ నాకు పాడుకుంటో హోటలుకు బయలుదేరాటప్పటికి దారిలో తమ్ముడు కృష్ణుడు కనిపించాడు. 'ఏరా! కృష్ణా, యిదేమిటి రావడం అందరూ కులాసా వున్నారా?' 'ఇదేరా, రావటం మీ బావమరిది, నేనూ కలిసేవచ్చాం అతనల్లా మళపుతిరిగి వెళ్ళాడు నేనిల్లా బజారువెంట వస్తున్నాను.'

ఐతే రా! హోటల్లో భోంచేసిపోదాం, ఇంట్లో వదినవంట్లో కొంచెం యిదిగా వుందిట.'

హోటల్లో భోంచేసి యింటికి వెళ్ళాటప్పటికి మా బావగారు గుమ్మడికాయలాంటి పొట్టను దువ్వుకుంటో! పొన్నకాయలాంటి గుండు కవ్వలి దరినున్న గోష్పాదమంతటి పిలకను రెండు దూడింపులు దూడించి తన నల్లరంగు కీడగు నీలపుతాపితాన కట్టుకుని, 'బావగారూ! కుశలమా' అన్నారు.

'ఆహా! బాగానే వున్నాం, ఎప్పుడు వచ్చారు?' అన్నానేకాని యితనికి మా ఆవిడ శుక్రవారం సంగతి తెలియదేమో అనుకున్నా.'

'ఆఁ చూశారూ మా వాడికి ఈ జ్యేష్ఠశుద్ధ విదియా బుధవారం ఉపనయనం చేద్దామను కొంటున్నాం, కాదు కాదు పెద్దలు నిశ్చయించారు. మీరు సకుటుంబంగా వచ్చి వధూవరులను కాదు కాదు, వటువును ఆశీర్వదించాలని....'

అన్నయ్యా! రారా! అని లోపల్నించి కేక విన పించాటప్పటికి మా బావగారు వల్లించే పాఠం వదిలేసి భోజనాన్కి వేంచేశారు,

నేను నవ్వు ఆపుచేసుకుంటో ఉమ మౌనవ్రతాన్నిగూర్చి ఆలోచిస్తున్నా. బావగారు శుష్టకృతుగా భోంచేస్తున్నారు. ఇండియాలోనే రేషనింగు లేనట్టు. మా తమ్ముడు పూరుకోక 'ఒదిన ఒంట్లో బాగులేదన్నావ్?'

నేనెత్తిగోక్కుంటో 'అబ్బే కొంచెం, యిదిగా వుంది. అంతే' అన్నా.

బావ భోంచేస్తుండగా ఉమ శుక్రవారం పూజకు ప్రారంభించింది. లక్ష్మీదేవిని కొల్చింది. మంగళహారతి పాడింది. అక్షితలు వేసుకుంది. ఆఖర్నిభక్తి తప్పినా ఫలంతప్పరాదు. అక్షతలు తప్పినా ఐదోతనం తప్పరాదనుకొంది.

ఆయనికి తప్పినా అన్నయ్యకు తప్పలేదు. మౌనవ్రతం తప్పినా వంట తప్పలేదు అనుకున్నాను.